# కుమ్రం భీం ఆశయాలు నెరవేర్చిన సీఎం కేసీఆర్

## ప్రభుత్వ విప్ రేగా కాంతారావు




పినపాక: కుమ్రం భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రేగా, మణుగూరు టౌన్: మాట్లాడుతున్న కాంతారావు

మణుగూరు టౌన్, అక్టోబర్ 7: మన్యం ముద్దుబిడ్డ, ఆదివాసీల ఆరాధ్యుడు కుమ్రం భీం జల్, జంగిల్, జమీన్ పోరాటయోధుడు ఆశయాలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శనివారం రాత్రి మణుగూరు ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషిచేస్తున్నదని పేర్కొన్నారు. ఎంతో కాలంగా పోడు రైతులు పట్టాల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పోడు పట్టాలను పంపిణీ చేసి కొమరం భీం ఆశయాలకు అనుగుణంగా నిలిచారన్నారు. ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్నదని, ఆదివాసీలకు, ఏజెన్సీవాసులకు అండగా ఉండే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**సెంట్రల్ లైటింగ్‌తో నూతన శోభ**

మణుగూరు పట్టణానికి నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్, డివైడర్‌తో నూతన శోభ వచ్చిందని రేగా కాంతారావు అన్నారు. శనివారం రాత్రి సీఎస్ఆర్, బీటీపీఎస్ నిధులు రూ.82లక్షలతో అంబేద్కర్ సెంటర్ నుంచి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వరకు నిర్మించామన్నారు. తొలుత సెంట్రల్ లైటింగ్, డివైడర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకించి పట్టణాల సుందరీకరణ వైపు దృష్టి సారించిందన్నారు. ఏజెన్సీ డివిజన్ కేంద్రమైన మణుగూరును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నిధులు విడుదల చేయడంతో పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో మున్సిపాలిటీలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని, రానున్న కాలంలో మణుగూరును మరింత అభివృద్ధి చేసి చూపుతానని రేగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి**

మణుగూరు టౌన్, అక్టోబర్ 7: ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషిచేస్తున్నదని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. శనివారం రూ.50లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో గుట్టమల్లారంలో నిర్మించ తలపెట్టిన ఆర్యోవైశ్యుల కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక వర్గాలకు స్థలాలు కేటాయించిన సీఎం కేసీఆర్ ఎంతో ఆదర్శప్రాయులన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచన నుంచి వచ్చిన కులసంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మాణానికి తన నియోజకవర్గంలో అమలుచేసేందుకు విప్లవాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. చరిత్రలో ఇతర పార్టీలు ఆర్యవైశ్యులను అవసరానికి మాత్రమే వాడుకున్నాయని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల్లో అవకాశాలు ఇచ్చారని గుర్తుచేశారు. తొలుత ఆర్యవైశ్య సంఘం బాధ్యులు రేగాకు శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

**బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

పినపాక , అక్టోబర్ 7: ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మండలంలోని జానంపేట నుంచి ముకుందాపురం వరకు ఎస్‌డీఎఫ్ నిధులు రూ.1.30 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శమని, తెలంగాణ సంక్షేమ పథకాల వైపు యావత్ దేశం మొత్తం చూస్తున్నదన్నారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి గెలిపించాలని కోరారు.

**గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి**

ఏజెన్సీలోని గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రేగా అన్నారు. శనివారం జానంపేట గ్రామంలో కుమ్రం భీం విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజనుల కోసం హైద్రాబాద్‌లో ఆదివాసీ భవన్, బంజారా భవన్‌లు నిర్మించామని తెలిపారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు కల్పించి విద్యా ఉద్యోగ అవకాశాలు పెంపొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, జడ్పీటీసీ దాట్ల సుభద్ర, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ వర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీశ్‌రెడ్డి, సర్పంచ్ మహేశ్, ఎంపీటీసీలు శేఖర్, హరీశ్, కొండేరు రాము, గిరిజన, ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు శ్రీనివాస్, అనీల్ కుమార్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, అక్టోబర్ 7: భద్రాచలం సీతారామచంద్రస్వామి దివ్యక్షేత్రంలో శనివారం అంతరాలయంలోని మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. తెల్లవారుజామున స్వామికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం జరిపారు. స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు.

## పర్ణశాల రామయ్యకు పునర్వసు కల్యాణం

పర్ణశాల, అక్టోబర్ 7: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో శనివారం పర్ణశాల సీతారాముల వారికి అర్చకులు పునర్వశ కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులకు నూతన వస్త్రాలు ధరించి వేదమంత్రాలతో మేళతాళాల మధ్య శాస్త్రోక్తంగా పునర్వసు కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కిశోర్, అర్చకులు గుమస్తా ప్రసాద్, సిబ్బంది , భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా జాన్ మిల్టన్



ప్రిన్సిపల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

భద్రాచలం, అక్టోబర్ 7: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా జాన్ మిల్టన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు వేముల కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బాలయోగి, సహాయ కార్యదర్శులు భీమవరపు వెంకటరెడ్డి తదితరులు ఆయనను, పూర్వ ప్రిన్సిపల్ దొడ్డి భద్రయ్యను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, సత్కరించారు. ప్రిన్సిపాల్ జాన్‌మిల్టన్ మాట్లాడుతూ తాను జన్మించిన ఊరిలోని డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపల్‌గా రావడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకుడు వీరన్న, విద్యార్థుల సంఘ బాధ్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో మెలగాలి

భద్రాచలం, అక్టోబర్ 7: సత్ప్రవర్తనతో మెలగాలని పట్టణంలోని రౌడీషీటర్లకు పట్టణ సీఐ నాగరాజ్ రెడ్డి అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. శాంతి, భద్రతలకు విఘాతం కల్పిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమని హెచ్చరించారు. మంచిగా ఉన్నట్లయితే రౌడీషీటర్ ఎత్తి వేయడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు. గతంలో నేరాలు చేయడం వల్లే రౌడీ షీటర్‌గా నమోదు చేశామని, తిరిగి నేరాలకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై మధుప్రసాద్, రౌడీషీటర్లు పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన బ్రిలియంట్ విద్యార్థి

సారపాక, అక్టోబర్ 7: శనివారం ప్రకటించిన నవోదయ ఇంటర్ ప్రవేశ ఫలితాల్లో సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థలకు చెందిన బీ సంయుక్త జవహర్ నవోదయలో ఎంపీసీ విభాగంలో సీటు సాధించిందని బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ తెలిపారు. నవోదయలో ఇంటర్ సీటు సాధించిన సందర్భంగా ఆయనతో పాటు అధ్యాపకులు, విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు.

## గిరిజన చట్టాలను కాపాడాలి



న్యాయవాది త్రినాథ్‌రావుకు పాండవుల సెట్‌ను బహూకరిస్తున్న ఐటీడీఏ పీవో

భద్రాచలం, అక్టోబర్ 7: గిరిజన చట్టాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, ప్రభుత్వ అధికారులపై ఉందని సీనియర్ న్యాయవాది త్రినాథ్‌రావు అన్నారు. శనివారం ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణంలోని గిరిజన భవన్‌లో పీసా చట్టాలపై, ఎల్టీఆర్, ఆర్వోఎఫ్ఆర్ చట్టాలపై న్యాయ సలహాలు అందజేసి, వాటిపై అవగాహన కల్పించారు. ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ త్రినాధ్‌రావుకు నాయకపోడు హ్యాండ్‌క్రాఫ్ట్ పాండవుల సెట్‌ను బహూకరించారు. కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎస్‌వో సురేశ్‌బాబు, ఏసీఎంఓ రమణయ్య, డీటీఆర్వోఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏడీ అగ్రికల్చర్ ఉదయ్‌భాస్కరరావు, ఏపీవో పవర్ మునీర్ పాషా, హెచ్ఎంటీసీ అశోక్‌కుమార్, డీఎస్వో ప్రభాకరరావు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

అశ్వాపురం, అక్టోబర్ 7: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన గొల్లగూడెం గ్రామానికి చెందిన మచ్చా రాజేశ్వరికి రూ.60వేల చెక్కును జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం శనివారం అందజేశారు

## పీహెచ్‌సీలో కేసీఆర్ కిట్లు అందజేత

గుండాల, అక్టోబర్ 7: మండలంలోని పోతిరెడ్డిడెం గ్రామానికి చెందిన ఈసం సాగరిక, లింగగూడెం గ్రామానికి చెందిన ఈసాల మౌనిక, మామకన్ను గ్రామానికి చెందిన పాయం మంజుల గుండాల ప్రభుత్వ ఆసుపత్రిలో గుండాల శనివారం ప్రసవించారు. వీరికి పీహెచ్‌సీ స్టాఫ్‌నర్స్ స్వాతి కేసీఆర్ కిట్లు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో స్వీపర్ కోటయ్య పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

అశ్వాపురం, అక్టోబర్ 7: మండలంలోని గొల్లగూడెం పంచాయతీలో ఎస్‌డీఎఫ్, సీడీపీ నిధులు రూ.30లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఆరు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, బీఆర్ఎస్ నాయకులు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో మునుపెన్నడూ లేని విధంగా అన్ని అంతర్గత రహదారులను సీసీ రోడ్డుగా నిర్మించడం హర్షణీయమన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు నిత్యావసర వస్తువులు అందజేత




పర్ణశాల: నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఏఎస్పీ పంకజ్, చర్లలో ఏఎస్పీ

పర్ణశాల, అక్టోబర్ 7: దుమ్ముగూడెం మండల పోలీసుల ఆధ్వర్యంలో గిరిజనులకు, వరద ముంపు గ్రామస్తులకు శనివారం పెద్దనల్లబెల్లి రైతువేదికలో భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్, ఓఎస్డీ సాయిమనోహర్ శనివారం నిత్యావసర వస్తువులను అందజేశారు. ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ దోమల రమేశ్, ఎస్సైలు కేశవ్, గణేశ్, పోలీస్ శాఖ, స్పెషల్ బెటాలియన్ సిబ్బంది, జేసీఐ లోకల్ ఆర్గనైజేషన్ అధికారులు పాల్గొన్నారు.

**చర్లలో..**

చర్ల, అక్టోబర్ 7: మండలంలోని మారుమూల అటవీ గ్రామాలకు చెందిన ఆదివాసీలకు నెస్టిల్‌గ్రూపు, జేసీఐ ఆధ్వర్యంలో శనివారం ఏఎస్పీ పరితోశ్ పంకజ్ నిత్యావసర వస్తువులు అందజేశారు. కలివేరు రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొర్కట్‌పాడు, కందిపాడు, యర్రంపాడు, రాళ్లాపురం, రామచంద్రపురం, మొగళ్లపల్లి, జీపీపల్లి గ్రామాలకు చెందిన 300 మందికి అందజేశారు కార్యక్రమంలో జీఐ రాజ్‌గోపాల్, నెస్టిల్‌గ్రూపు ప్రతినిధి వసీం అక్రమ్, పాల్గొన్నారు.

**సారపాకలో..**

సారపాక, అక్టోబర్ 7: నెస్టలీ కంపెనీ సహకారంతో సీఎస్ఆర్ నిధులతో మండలంలోని బట్టిగూడెం, కొత్తగుంపు గ్రామాల గొత్తికోయ కుటుంబాలకు ఎస్సై రాజ్‌కుమార్ నిత్యావసర సరుకులు అందజేశారు. నెస్టలీ కంపెనీ సిబ్బంది, ఏఎస్సై ఏసోబు, కానిస్టేబుల్ రామకృష్ణ పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగం పొందిన అభ్యర్థులకు సన్మానం



సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుండాల, అక్టోబర్ 7: పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఉత్తీర్ణులై ఉద్యోగానికి ఎంపికైన పూనెం సునీల్, గుండెబోయిన రాకేశ్‌ను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తెల్లం భాస్కర్, యూత్ అధ్యక్షుడు సయ్యద్ అజ్జు ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతం యువకులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగాలు సాధించి మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు నిట్ట రాములు, నాయకులు నాగరాజు, ప్రమోద్, ప్రశాంత్, సతీశ్, తిరుపతి, రాకేశ్, నితీశ్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

★SUNEDGE MARKETING కంపెనీ యొక్క ఆర్గానిక్ ప్రొడక్ట్స్ డైరెక్ట్ సెల్లింగ్ పద్ధతి లో మార్కెటింగ్ చేయుటకు స్టోర్ ఒనర్స్, ఏరియా డిస్ట్రిబ్యూటర్స్, టీం లీడర్స్ కావలెను. సెల్ :6281277956
NTK-00000

★Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
NT-318339

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

PLOT FOR SALE

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.
NT-310375

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.